క్లుప్తంగా

దరఖాస్తుల ఆహ్వానం

వనపర్తి: జిల్లాలోని సాంఘిక సంక్షేమ మహిళా డిగ్రీ కళాశాలలో అతిథి అధ్యాపకుల నియామకానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ డా. విజయలక్ష్మి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. జంతుశాస్త్రం, కామర్స్, కంప్యూటర్ సైన్స్‌లో ఖాళీలు ఉన్నాయని, సంబంధిత పీజీలో 55 శాతం మార్కులతో పాటు నెట్, సెట్ పూర్తిచేసి మూడేళ్ల బోధన అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యం ఉంటుందని పేర్కొన్నారు. ఈ నెల 15న డెమో, ఇంటర్వ్యూ ఉంటుందని, పూర్తి వివరాలకు సెల్‌నంబర్లు 79950 10680, 95730 35615 సంప్రదించాలని సూచించారు.

ఉపాధ్యాయుడికి సన్మానం

కొత్తకోట రూరల్: మండల కనిమెట్ట ప్రాథమిక పాఠశాలలో హెచ్‌ఎంగా విధులు నిర్వహిస్తున్న లక్ష్మయ్య మండల ఉత్తమ ఉపాధ్యాయుడిగా ఎంపికైన సందర్భంగా గ్రామస్తులు బుధవారం సన్మానించారు. కార్యక్రమంలో పరమేష్, రాఘవేంద్ర, రాంచంద్రయ్యయాదవ్, శ్రీనివాస్‌రెడ్డి, రాంరెడ్డి, శేఖర్‌శర్మ, పరుశరాం, ఉపాధ్యాయురాలు అనిత, రమ్మీబీజా, అంగన్‌వాడీ టీచర్ తిరుమలేశ్వరి ఉన్నారు.

ఓటరు తుది జాబితా ప్రచురణ

పాన్‌గల్: స్థానిక ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల తుదిఓటరు జాబితాను ఎంపీడీఓ కార్యాలయంలో బుధవారం ఎంపీడీఓ గోవింద్‌రావు ప్రచురించారు. మండలంలోని 28 పంచాయతీల పరిధిలో 14 ఎంపీటీసీ స్థానాలు, ఒక జెడ్పీటీసీకి 73 పోలింగ్ బూత్‌లు ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. మొత్తం ఓట్లు 42,031 మంది ఉన్నారన్నారు. వాటిలో 21,297 పురుషులు, 20,733 స్త్రీ ఓటర్లు, 1 ఇతరులు ఉన్నారు. సమావేశంలో ఓరమ్మ, చైతన్య పాల్గొన్నారు.

నిరుద్యోగుల పక్షాన పోరాటానికి సిద్ధం

వనపర్తి విద్యావిభాగం: టీజీపీఎస్సీ మూల్యాంకన విధానంపై హైకోర్టు ఆగ్రహం ప్రభుత్వానికి చెంపపెట్టులాంటిదని వనపర్తి బీఆర్‌ఎస్ పట్టణ యువజన అధ్యక్షుడు సూర్యవంశం గిరి, బీఆర్‌ఎస్‌వీ జిల్లా అధ్యక్షుడు హేమంత్ అన్నారు. బుధవారం విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ.. నిరుద్యోగులపై ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరి మానుకోవాలన్నారు. సమావేశంలో మాజీ వైస్ ఎంపీపీ శేఖర్, మైనారిటీ అధ్యక్షుడు జోహేబ్ హుస్సేన్, మండల అధ్యక్షుడు చిట్యాల రాము, గాలిగల్ల క్రాంతి, నాగరాజు, కరుణాకర్ పాల్గొన్నారు.

నిబంధనలు పాటించాలి

వీపనగండ్ల: ప్రభుత్వ నిబంధనలను అనుసరించి నూతన భవనాలను నిర్మించాలని నాగర్‌కర్నూల్ జిల్లా పర్యాటక శాఖ అధికారి నర్సింహ, మండల వైద్యాధికారి వంశీకృష్ణ అన్నారు. బుధవారం కల్వరాల్ల గ్రామంలో నిర్మిస్తున్న ఆరోగ్య ఉపకేంద్ర నిర్మాణ పనులను వారు పరిశీలించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. నిర్మాణ పనులు నాణ్యతగా నిర్మించాలన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ ఏఈ విజయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధికి తోడ్పడాలి

పాన్‌గల్: సాగర్ సంఘం అభివృద్ధికి అందరూ కలిసికట్టుగా పనిచేయాలని సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు మోడల ఆంజనేయులుసాగర్, రాష్ట్రకార్యవర్గ సభ్యుడు విష్ణుసాగర్, జిల్లా అధ్యక్షుడు మోడల తిరుపతయ్యసాగర్ అన్నారు. బుధవారం రేమద్దుల గ్రామంలో నూతన కమిటీ సమావేశానికి వారు ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడారు. గ్రామఅధ్యక్షుడిగా బాలస్వామిసాగర్, ప్రధాన కార్యదర్శిగా వెంకటేష్‌సాగర్, కోశాధికారిగా ఆంజనేయులుసాగర్, గౌరవ అధ్యక్షుడిగా గోపాల్‌సాగర్‌ను నియమించారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శిగా చంద్రాయుడుసాగర్, కోశాధికారి సత్యంసాగర్, మండలఅధ్యక్షుడు కిరణ్‌సాగర్, కృష్ణయ్యసాగర్ పాల్గొన్నారు.

అప్రమత్తంగా ఉండాలి

ఖిల్లాఘనపురం: సైబర్ నేరాలపై ప్రతిఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని ఎస్సై నరేష్ తెలిపారు. బుధవారం మండల కేంద్రంలోని బస్టాండ్ వద్ద ప్రజలకు సైబర్‌మోసాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో సిబ్బంది బొట్టు శ్రీను పాల్గొన్నారు.

సామూహిక సీమంతాలు

అమరచింత: మండలంలోని అంగన్‌వాడీ క్లస్టర్ పరిధిలోని గర్భిణులకు బుధవారం ఐసీడీఎస్ ఆధ్వర్యంలో సామూహిక సీమంతాలను నిర్వహించారు. ఈ మేరకు డాక్టర్ రూపశ్రీ, సూపర్‌వైజర్ నర్మద మాట్లాడారు. కార్యక్రమంలో మండలంలోని 27 అంగన్‌వాడీ టీచర్లు, గర్భిణులు తదితరులు పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత

గోపాల్‌పేట: ఏదులకు చెందిన రంజిత్‌కుమార్, హైమావతి భార్యభర్తలు. వీరికూతురు బాలిక ఆరోగ్యం బాగోలేక ఇటీవల ఆసుపత్రిలో చూపించుకోగా పాపకు మైటో కాండ్రియా వ్యాధి సోకిందని డాక్టర్లు చెప్పారు. నయం అయ్యేందుకు హైదరాబాద్ కూకట్‌పల్లిలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చూపిస్తున్నారు. చికిత్స కోసం రూ.20లక్షలు ఖర్చు అవుతుందన్నారు. దీంతో దాతలు ఏదులకు చెందిన సుఖేందర్‌రెడ్డి రూ.50వేలు, ఉషాస్ రూ.10వేలు, కాటమోని పరుశురాం రూ.6వేలు, మొగిలి మషన్న రూ.5వేలు, కుర్మరెడ్డి రూ.5 వేలు, దాసరి జానకి రాముడు రూ.2,500 మొత్తంరూ. 78,500 రంజిత్‌కుమార్‌కు అందించారు.

వానొస్తే.. వెళ్లేదెలా..

- రోడ్డు లేక చెన్నూరు ప్రజల తీవ్ర అవస్థలు
- సమస్య పరిష్కరించాలంటున్న గ్రామస్తులు
- ఏటా ఇదే పరిస్థితి



తాడిపర్తి వద్ద ఉధృతంగా ప్రవహిస్తున్న వాగు (ఫైల్)

గోపాల్‌పేట: ప్రతి ఏటా వర్షాలు కురిసినప్పుడల్లా చెన్నూరు ప్రజలు జల దిగ్బంధనం అవుతున్నారు. గ్రామానికి మూడు దారులు ఉన్నా వర్షాలు కురిసిన ప్రతిసారి ఊరుదాటి వెళ్లలేని పరిస్థితి దాపురించింది. దీంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. తాడిపర్తి నుంచి చెన్నూరు గ్రామం మూడు కిలోమీటర్ల దూరంలో ఉంది గతంలో బీటీ రోడ్డు ఉన్నా అది పూర్తిగా ధ్వంసమైపోయింది. వనపర్తికి వెళ్లలన్నా తిరిగి గ్రామానికి రావాలన్నా వాహనాలు లేకుంటే కాలినడకే గత్యంతరం అవుతోంది. చెన్నూరు గ్రామానికి వెళ్లే మూడు రోడ్లలో ఏదో ఒక రోడ్డును పూర్తిస్థాయిలో బాగుచేసి బ్రిడ్జి నిర్మాణం పూర్తి చేయిస్తే వర్షాలు కురిసినా ఎటువంటి ఇబ్బంది లేకుండా ఉంటుందని ప్రజా ప్రతినిధులు పట్టించుకోని చెన్నూరు గ్రామానికి బ్రిడ్జి, బీటీ రోడ్డు నిర్మించాలని కోరుతున్నారు.

ఇదీ పరిస్థితి..

గోపాల్‌పేట నుంచి చెన్నూరుకు బీటీ రోడ్డు ధ్వంసం అయిపోవడంతో ఇటీవల బీటీ రోడ్డు రెన్యూవల్ చేయించారు. ప్రస్తుతం రోడ్డు బాగానే ఉంది. కానీ వర్షాలు కురిసిన ప్రతిసారి గోపాల్‌పేట శివారులో ఉన్న వాగు దాటేందుకు వీలుకాదు. గోపాల్‌పేట పెద్దచెరువు, కత్వనుంచి వచ్చే నీటితో వాగునిండా నీరు పారుతోంది. దీంతో వాగుదాటే వీలులేకుండా ఉంటోంది. అలాగే వనపర్తి నుంచి బుద్ధారం వెళ్లే రోడ్డులో చెన్నూరు వెళ్లేందుకు రోడ్డు ఉంది. కానీ చెన్నూరు శివారులో ఉన్న చెరువు ప్రతి ఏటావర్షాలు ఎక్కువగా వచ్చిన ప్రతిసారి అలుగు ఎక్కువగా పారడంతో గ్రామస్తులకు అలుగు నీరు దాటేందుకు వీలు కావడం లేదు. అలాగే తాడిపర్తి గ్రామం నుంచి చెన్నూరుకు వెళ్లేందుకు గతంలో బీటీ రోడ్డు ఉండేది. కానీ అది ధ్వంసం అయిపోయి పూర్తి మట్టిరోడ్డులా మారిపోయింది. వర్షాలు కురిసినప్పుడు తాడిపర్తి చెరువు అలుగు ఎక్కువగా పారుతోంది. దీంతో గ్రామానికి వెళ్లేందుకు వీలు కావడం లేదు. ఇలా మూడుదారులు వాగులు వస్తుండటంతో ప్రతిఏటా ప్రజలు బయటకు వెళ్ళేందుకు వీలు లేకుండా జలదిగ్బంధనలో ఉండాల్సిన పరిస్థితి నెలకొన్నది. చెన్నూరు నుంచి తాడిపర్తికి వెళ్లే రహదారి బాగు చేయిస్తే వర్షాలు వచ్చినప్పుడు లేదంటే వర్షాలు రాకున్నా గ్రామస్తులకు మేలు జరుగుతుందని ప్రజలు కోరుతున్నారు.

రోడ్డు బాగు చేయాలి



వర్షాలు కురిసిన ప్రతిసారి మా గ్రామ ప్రజలు ఎటూ వెళ్లలేని పరిస్థితి నెలకొంటోంది. వర్షాలు ఎక్కువగా పడినప్పుడు ఎ వరికైనా ఆపద వచ్చిందంటే ఆస్పత్రికి వెళ్లేందుకు సైతం రాదు. వర్షాలు రాకున్నా చెన్నూరు నుంచి తాడిపర్తి వెళ్లే బీటీ రోడ్డు బాగు చే యించి అవసరమైన చోట బ్రిడ్జి నిర్మిస్తే బాగుంటుంది. ప్రజాప్రతినిధులు గతంలో ఫౌండేషన్ సైతం వేశారు. తొందరగా రోడ్డు వేయించాలి.

– శేఖరెడ్డి , చెన్నూరు గ్రామం, మాజీసర్పంచు

త్వరగా పూర్తి చేయిస్తాం

చెన్నూరు నుంచి తాడిపర్తి వెళ్లేలా బీటీరోడ్డు ఎఫ్‌డీఆర్ కింద మంజూరైంది. తాడిపర్తి చెరువుకట్ట వద్ద ఇరిగేషన్ డిపార్ట్‌మెంట్ వారి నుంచి క్లియరెన్స్ పెండింగ్ ఉంది. అది పూర్తి అయిన వెంటనే రహదారి పనులు ప్రారంభమయ్యే అవకాశం ఉంది.

– విశ్వనాథ్‌రెడ్డి, పీఆర్‌ఏఈ, గోపాల్‌పేట



రోడ్డుపై పారుతున్న వర్షం నీరు

ఖిల్లాలో దంచికొట్టిన వాన

ఖిల్లాఘనపురం: మండల కేంద్రంలో బుధవారం సాయంత్రం వాన దంచి కొట్టింది. ఉదయం నుంచి సూర్యుని ప్రతాపంతో ఎండతో ప్రజలకు సాయంత్రం ఒక్కరిగా వాన కురవడంతో సేదతీరారు. ఖిల్లాలో వాన నీరు బస్టాండు ప్రాంతంలో వరదలా పారాయి. జిల్లా కేంద్రానికి వెళ్లే ప్రధాన రోడ్డుపై కూడా వరదనీరు పారాయి.

విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను ఎంచుకోవాలి

వనపర్తి రూరల్: విద్యార్థులు మంచిగా చదువుకొని ఉన్నత లక్ష్యాలను ఎంచుకోవాలని రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు జి.చిన్నారెడ్డి సూచించారు. ఆయన బుధవారం రాత్రి మండలంలోని చిట్యాల ఎంజేపీ గురుకుల పాఠశాలను సందర్శించి విద్యార్థులతో నేరుగా మాట్లాడారు. ఈ కార్యక్రమంలో నాయకులు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న జి.చిన్నారెడ్డి



స్వయం పరిపాలన దినోత్సవం

కొత్తకోట రూరల్: మండలంలోని అమడబాకుల కేజీబీవీ పాఠశాలలో బుధవారం విద్యార్థినులు స్వయం పరిపాలన దినోత్సవం జరుపుకొన్నారు. కార్యక్రమంలో ఎస్‌ఓ చందన పాల్గొన్నారు.

మంగళ వాయిద్యాలు సంస్కృతికి ప్రతీకలు : ఎస్పీ

వనపర్తి: మంగళ వాయిద్యాలు మన సంస్కృతికి ప్రతీకలని ఎస్పీ రావుల గిరిధర్ అన్నారు. బుధవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎస్పీని జిల్లా నాయీబ్రాహ్మణ సంఘం సభ్యులు శాలువా పూలమాలతో సన్మానించారు. ఈ ఏడాది వినాయక నిమజ్జనంలో మంగళ వాయిద్యాలు డోలు సన్నాయిలు, కోలాటాలు, చక్క భజనలు చేస్తూ నిమజ్జనం పూర్తి చేయమని ఎస్పీ ఇచ్చిన పిలుపు మేరకు ఆయా మండల నిర్వాహకులు సంప్రదాయ పరంగా నిమజ్జనం పూర్తి చేసినందుకు ఎస్పీకి నాయీ బ్రాహ్మణులు కృతజ్ఞతలు తెలిపారు.

తల్లిదండ్రులు ప్రోత్సహిస్తేనే విద్యలో రాణిస్తారు

వీపనగండ్ల: విద్యార్థులను తల్లిదండ్రులు ప్రోత్సహించినప్పుడే విద్యలో రానిస్తారని జీహెచ్‌ఎం భానుప్రకాష్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో 10వ తరగతి విద్యార్థుల ఇళ్లను సందర్శించి వారి తల్లిదండ్రులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. పిల్లలు మానసికంగా ప్రశాంతంగా ఉండేవిదంగా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఆనంద్, మహేష్, శ్రీనివాసులు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

హిందీకి అవకాశం కల్పించాలి

కొత్తకోట రూరల్: మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సూచికబోర్డుపై హిందీకి స్థానం కల్పించకుండా ఉర్దూభాషను చేర్చడంపై హిందూవాహినిశాఖ అభ్యంతరం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బుధవారం మున్సిపల్ మేనేజర్ రవీందర్‌కు వినతిపత్రం అందజేశారు. అనంతరం సంఘం జిల్లా అధ్యక్షుడు నరేష్‌యాదవ్ మాట్లాడారు. వారిలో శ్రీకాంత్‌యాదవ్, వివేక్‌కృష్ణ, రాఘవేంద్రగౌడ్, మహేష్‌యాదవ్, రాజు, అక్షయ్, మనోజ్, ఆంజనేయులు, బీజేపీ నాయకులు శ్రీకాంత్‌రెడ్డి, నవీన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఓటు హక్కు వజ్రాయుధం

కొత్తకోట రూరల్: ఓటు హక్కు ప్రతిపౌరుడికి వజ్రాయుధమని ప్రభుత్వ బాలికల పాఠశాల హెచ్‌ఎం నిర్మలాదేవి అన్నారు. బుధవారం బాలికల ఉన్నత పాఠశాలలో ఆమె ఆధ్వర్యంలో విద్యార్థులకు మాక్ పోలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ ఎం.వెంకటేశ్వర్లు, ఎంఈఓ కృష్ణయ్య, రాజకీయ నాయకులు విద్యార్థులను అభినందించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు రాజ్యలక్ష్మి, పీడీ నరేంద్రమణి, హసీనా పాల్గొన్నారు.

గుర్తుతెలియని వ్యక్తి చేతిలో మోసపోయిన ఇద్దరు

వనపర్తి రూరల్: గుర్తు తెలియని వ్యక్తుల చేతిలో ఇద్దరు వ్యక్తులు మోసపోయి ఖాతాలోంచి డబ్బులు మాయమైన ఘటన పెబ్బేరు మండలంలో చోటు చేసుకుంది. ఎస్‌ఐ యుగేందర్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. పెబ్బేరు పట్టణంలోని వినాయక్‌నగర్ కాలనికి చెందిన వాకిటి వెంకటేష్ ఈ నెల 5న మధ్యాహ్నం తన మొబైల్‌ను గుర్తుతెలియని వ్యక్తులు హ్యాక్ చేసి తన ఖాతా నుంచి రూ.3లక్షలు ట్రాన్స్‌ఫర్ చేసుకోని మోసం చేశారని బాధితుడు బుధవారం ఫిర్యాదు పోలీసులకు ఫిర్యాదు చేశాడు, అలాగే పెబ్బేరు మండలంలోని కంచిరావుపల్లి గ్రామానికి చెందిన రాజమౌళి బాలకృష్ణ అనే వ్యక్తి గత ఏడాది 2024 జూన్ 1 మధ్యాహ్నం 12.20 సమయంలో టెలిగ్రామ్ ద్వారా వచ్చిన మెసేజ్ నుంచి గ్లోబల్ ట్రేడింగ్ యాప్ డౌన్లోడ్ చేసుకొని దాంటో రూ.వెయ్యి డిపాజిట్ చేశాను. తిరిగి 1300 జమ అయినవి ఈ విధంగా అతన్ని నమ్మి సూమారుగా రూ.81వేలు పెట్టుబడిగా పెట్టాను. కాని నాకు ఎలాంటి డబ్బులు తిరిగి రాలేదు. అతడు మోసపోయానని తెలుసుకోని బాధితుడు బుధవారం ఫిర్యాదు చేశారు. అతని ఫిర్యాదు మేరకు కేసున మోదు చేశామని ఎస్‌ఐ తెలిపారు.

పాఠశాలలో చోరీ

గోపాల్‌పేట: మండలంలోని ఏదుట్ల ఎంపీపీ పాఠశాలలో బుధవారం యాంప్లీఫేలర్ చోరీకి గురైనట్లు గుర్తించారు. ఎస్సై నరేష్‌కుమార్ తెలిపిన వివరాల మేరకు.. ఏదుట్ల ఎంపీపీఎస్ వాచ్‌మెన్ శ్రీనివాసులు ఎప్పటిలాగే పాఠశాలను ఊడ్చేందుకు వెళ్ళి చూడగా అప్పటికే పాఠశాల డోర్ పగులగొట్టి అందులో ఉన్న అహుజా యాంప్లీఫైర్ తీసుకుపోయినట్లు గుర్తించి టీచర్ ఎలిమి పద్మావతికి సమాచారం ఇచ్చాడు. వెంటనే పాఠశాల వద్దకు చేరుకుని టీచర్ అన్నీ పరిశీలించి చోరీకి గురైందని పద్మావతి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసునమోదు చేసినట్లు ఎస్సై వివరించారు.

పోక్సో కేసు నమోదు

వనపర్తి రూరల్: ప్రేమ పేరుతో బాలికను మోసం చేసి గర్భిణిగా చేసిన యువకుడిపై పోక్సో కేసు నమోదు చేశామని పెబ్బేరు ఎస్‌ఐ యుగేందర్‌రెడ్డి తెలిపారు. ఎస్‌ఐ తెలిపిన వివరాల మేరకు.. పెబ్బేరు మండలానికి చెందిన 17ఏళ్ల బాలికను ఇదే మండలానికి చెందిన 21 ఏళ్ల ఓ యువకుడు ప్రేమ పేరుతో మోసగించి గర్భిణిగా చేశాడని కుటుంబసభ్యులు ఫిర్యాదు చేశారు. వారి ఫిర్యాదు మేరకు బుధవారం యువకుడిపై పోక్సో కేసు నమోదు చేశామని ఎస్‌ఐ తెలిపారు.

అటవీ భూముల పరిశీలన



పాన్‌గల్: మండలంలోని శాగాపూర్, గోప్లాపూర్‌లో ఉన్న అటవీ భూముల్లో చేపట్టిన అభివృద్ధి పనులను బుధవారం ప్రత్యేక తనిఖీ బృందం పరిశీలించింది. ఆయా గ్రామాల్లో రెండో సంవత్సరం ప్లాంటేషన్, నీటికుంటలు, పైప్‌లైన్ తదితర అభివృద్ధి పనులను పరిశీలించి పూర్తి నివేదికను జిల్లా అధికారులకు నివేదిస్తామని బృందం సభ్యులు పేర్కొన్నారు. కార్యక్రమంలో డీఆర్వో రాజాబాబు, బాలకిష్టమ్మ, అవినాశ్‌కుమార్, ఎఫ్‌బీఓ జహంగీర్, బాలకృష్ణ, సిబ్బంది పాల్గొన్నారు.

రామన్‌పాడు సమాంతర కాల్వ నీరు నిలిపివేత

మదనాపురం: మండలంలోని రామన్‌పాడు జలాశయంలో బుధవారం నాటికి సముద్ర మట్టానికి పైన పూర్తిస్థాయి నీటిమట్టం 1,021 అడుగులగాను పూర్తి నీటి మట్టం 1,021 అడుగులకు చేరింది. జూరాల ఎడమ కాలువ ద్వారా 1,056 క్యూసెక్కులు సమాంతర కాల్వ ద్వారా వచ్చే నీటిని నిలిపివేసారు. ఎన్టీఆర్ కాల్వ ద్వారా 875 క్యూసెక్కులు, కుడి ఎడమ కాలువ ద్వారా 55 క్యూసెక్కులు, తాగునీటి అవసరాలకు 20 క్యూసెక్కుల నీటిని వినియోగిస్తున్నామని ఏఈ వరప్రసాద్ తెలిపారు.

విద్యార్థులు ఉన్నతంగా ఎదగాలి

గోపాల్‌పేట: విద్యార్థులు మంచిగా చదువుకుని పాఠశాలకు, తల్లిదండ్రులకు మంచిపేరు తీసుకురావాలని కలెక్టర్ ఆదర్శ్ సురభి అన్నారు. బుధవారం ఆయన బుద్దారం గురుకుల పాఠశాలను సందర్శించారు. అనంతరం ఆయన పాఠశాల, కళాశాల విద్యార్థినులతో మాట్లాడారు. ఎలుకలు కరిచిన విషయంపై వివరాలు ఆరా తీశారు. పాఠశాలకు ప్రహరీగోడ లేక కోతులు లోపలికి వస్తున్నాయని, సెప్టిక్ ట్యాంకు నిర్మించాలని, శానిటేషన్ బాగా చేసే విధంగా చూడాలని కోరారు. కలెక్టర్ వెంటనే ప్రతిపాదనలు సిద్ధం చేసి పంపించాలని ప్రిన్సిపాల్ ఆరోగ్యంను ఆదేశించారు. అనంతరం విద్యార్థుల విద్యా సామర్థ్యాలు తెలుసుకునేందుకు బోర్డుపై పలు ప్రశ్నలు రాసి సమాధానాలు రాబట్టారు. విద్యార్థులకు సులభంగా విద్య అర్థమయ్యేవిధంగా బోధించాలని సూచించారు.

క్రమశిక్షణతో మెలగాలి



చిట్యాలలో మాట్లాడుతున్న ఎస్పీ రావుల గిరిధర్



ప్రతిజ్ఞ చేయిస్తున్న డీఐఈవో ఎర్ర అంజయ్య

వనపర్తి రూరల్: విద్యార్థి దశలో క్రమశిక్షణ చాలా అవసరమని ఎస్పీ రావుల గిరిధర్ అన్నారు. ఆయన బుధవారం సాయంత్రం చిట్యాల ఎంజేపీ గురుకుల పాఠశాలను ఆయన సందర్శించి విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. విద్యార్థులు చెడు వ్యసనాలకు దూరంగా ఉంటూ కష్టపడి చదవి ఉన్నత స్థాయికి ఎదగాలన్నారు. ఉపాధ్యాయులు ఎన్నో నైపుణ్యాలతో విద్యను బోధిస్తున్నారు. అనంతరం విద్యార్థులతో కలసి భోజనం చేశారు.

అమరచింత: మాధక ద్రవ్యాలకు వ్యతిరేకంగా ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని ఆ సంఘం జిల్లా కార్యదర్శి కుతుబ్ తెలిపారు. మండల కేంద్రంలో బుధవారం ఏఐవైఎఫ్ నాయకులతో కలిసి మాధకద్రవ్యాల నియంత్రణపై చర్చించారు. కార్యక్రమంలో చంద్రాయుడు, శ్రీకాంత్, రవి, మైబు పాల్గొన్నారు.

మాదక ద్రవ్యాలపై విద్యార్థులకు అవగాహన

గోపాల్‌పేట: విద్యార్థులు శ్రద్ధగా చదివితే భవిష్యత్తులో ఉన్నతస్థానాలకు చేరుకోవచ్చని డీఐఈఓ ఎర్రఅంజయ్య అన్నారు. బుధవారం మండలకేంద్రంలోని కళాశాలలో స్త్రీ శిశు సంక్షేమశాఖ ఆధ్వర్యంలో విద్యార్థులకు డ్రగ్స్‌పై అవగాహన సదస్సు నిర్వహించారు. మత్తు పదార్థాలను అలవాటు చేసుకోకుండా ఉండాలని సూచించారు.

వనపర్తి విద్యావిభాగం: యువత మాదవ ద్రవ్యాలపై దూరంగా ఉండాలని జిల్లా ఇంటర్మీడియెట్ విద్యాధికారి ఎర్రఅంజయ్య అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల, గోపాల్‌పేట విద్యార్థులకు మాదకద్రవ్యాలపై అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో స్త్రీ-శిశు సంక్షేమశాఖ వారు పాల్గొని విద్యార్థులకు అవగాహన కల్పించారు.

మదనాపురం: డ్రగ్స్ అక్రమ రవాణా చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్‌ఐ శేఖర్‌రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా బుధవారం ఎస్‌ఐ నేతృత్వంలో మండల కేంద్రంలోని వివిధ దుకాణాలు, రైల్వేస్టేషన్ బహిరంగ ప్రదేశాల్లో డాగ్ స్క్వాడ్‌తో ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. డ్రగ్స్ అక్రమ రవాణా చేస్తే కఠినచర్యలు తీసుకుంటామని తెలిపారు.

నాణ్యమైన భోజనం అందించాలి

వనపర్తి:జిల్లాలోని గురుకుల, కేజీబీవీ పాఠశాలలో చదువుకునే విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని జిల్లా పౌరసరఫరాల అధికారి కాశీవిశ్వనాథ్ సంబంధిత అధికారులను ఆదేశించారు. కలెక్టర్ ఆదేశానుసారం ఎంఎల్ఎస్ పాయింట్ ఇంచార్జీలతో అత్యవసర సమావేశం నిర్వహించారు. సమావేశంలో జిల్లా మేనేజర్, సీఎస్‌సీ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కాశీ విశ్వనాథ్

సెల్‌ఫోన్ అప్పగింత

ఆత్మకూర్: సీఈఐఆర్ పోర్టల్‌ద్వారా బాధితులకు చోరీకి గురైన సెల్‌ఫోన్లను రికవరిచేసి బుధవారం బాధితుడికి అప్పగించినట్లు ఎస్సై నరేందర్ తెలిపారు. మోట్లంపల్లి గ్రామానికి చెందిన కుర్వ చినరాములు సెల్‌ఫోన్ మే 3 న చోరీకి గురైందన్నారు. వనపర్తిలో ఫోన్‌ట్రేస్‌చేసి స్వాధీనం చేసుకుని బాధితులకి అప్పగించినట్లు తెలిపారు.

క్షమాపణ చెప్పాలి

గోపాల్‌పేట: నిరుద్యోగులకు క్షమాపణలు చెప్పాలని మాజీ వైఎస్ ఎంపీపీ చంద్రశేఖర్ డిమాండ్ చేశాడు. బుధవారం మండలకేంద్రంలోని బీఆర్‌ఎస్ కార్యాలయంలో మాట్లాడారు. సమావేశంలో మాజీసర్పంచు శ్రీనివాసులు, భాస్కర్, మతీన్, ఖాసీం, యూత్ అధ్యక్షుడు రాజేష్ పాల్గొన్నారు.

ఉపాధ్యాయ వృత్తి పవిత్రమైంది

ఆత్మకూర్: ఉపాధ్యాయుల వృత్తి పవిత్రమైందని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రహ్మాతుల్లా అన్నారు. బుధవారం ఎంపీడీఓ కార్యాలయంలో ఎంఈఓ కొండాపురం బాలరాజు ఆధ్వర్యంలో ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన అధ్యాపకులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ రాష్ట్రనాయకుడు తులసిరాజ్‌యాదవ్ ఉన్నారు.

వార్డ్ ఆఫీసర్లకు వీడ్కోలు

వనపర్తిటౌన్: మున్సిపాలిటీలో వార్డు ఆఫీసర్స్ గ్రామపాలన అధికారులు బదిలీ ఆయ్యారు. బుధవారం కౌన్సిల్ హాల్‌లో వీడ్కోలు సభ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ ఎన్.వెంకటేశ్వర్లు, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

చాకలి ఐలమ్మకు ఘన నివాళి



కలెక్టర్ కార్యాలయంలో ..

సాక్షినెట్‌వర్క్: భూమి కోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరి విముక్తి కోసం పోరాడిన చాకలి ఐలమ్మ పోరాటాలు మరువలేనివని పలువురు వక్తలు అన్నారు. జిల్లాలో అన్ని గ్రామాల్లో, పట్టణంలో, మండల కేంద్రాల్లో ఐలమ్మ వర్ధంతిని రజక సంఘం, కాంగ్రెస్, బీఆర్‌ఎస్, బీజేపీ, సీపీఐ, సీపీఎం తదితర పార్టీల నాయకుల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ మేరకు ఆమె చిత్ర పటాలకు, విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు.



వనపర్తిలో సీపీఐ నాయకుల ఆధ్వర్యంలో..



కొత్తకోటలో రజక సంఘం నాయకుల ఆధ్వర్యంలో..



ఐలమ్మ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న మాజీ మంత్రి నిరంజన్‌రెడ్డి

యూరియాకు రోడ్డెక్కిన రైతులు

పాన్‌గల్: యూరియా కోసం బుధవారం మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో అన్నదాతలు రోడ్డుపై బైఠాయించి రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా వనపర్తి–కొల్లాపూర్ రోడ్డుపై రైతులు బైఠాయించడంతో రోడ్డుపై వాహనాలు నిలిచిపోయాయి. పోలీసులు ప్రయాణికులకు ఇబ్బందులు కలిగించవద్దని రాస్తారోకో విరమించాలని కోరినా రైతులు వినిపించుకోలేదు. మండల సీపీఎం నాయకులు మద్దతు ప్రకటించారు. సీఈఓ భాస్కర్‌గౌడ్ రైతుల వద్ద వచ్చి యూరియా వస్తుందని, ఇప్పటికే టోకన్లు ఉన్న వారు చాలా మంది ఉన్నారని వారందరికి పంపిణీ చేసిన తర్వాత బుధవారం వచ్చిన రైతులకు ఇస్తామన్నారు. రైతుల వత్తిడికి సీఈఓ తలొగ్గి రైతుల నుంచి జిరాక్స్‌లను తీసుకుంటామని చెప్పడంతో రాస్తారోకో విరమించడంతో ప్రయాణికులు ఊపిరి పీల్చుకున్నారు.

తీరని రైతన్నల కష్టాలు

ఆత్మకూర్: మండలంలో యూరియాకోసం బారులు తీరిన రైతులు వర్షంలో తడుస్తూ క్యూలో నిల్చున్నారు. పీఏసీఎస్‌వద్ద నిత్యం ఇదే పరిస్థితి నెలకొనడంతో అన్నదాతలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. బుధవారం ఉదయం నుంచి యూరియా కోసం నానుతు పడిగాపులు కాసారు. సాయంత్ర 600 బ్యాగులు రావడంతో ఒక్కసారిగా రైతులు ఎగబడ్డారు. పోలీసులు వరుసక్రమంలో నిల్చోబెట్టి రాత్రివరకు 215 మంది రైతులకు పంపిణీ చేశారు. మిగిలిన 36 మంది రైతులకు టోకెన్లు అందించామని గురువారం యూరియా అందిస్తామని ఏఓ వినయ్‌కుమార్, సీఈఓ నరేష్ తెలిపారు.



పాన్‌గల్‌లో రైతుల రాస్తారోకో ..

ఇబ్బందులు పెడితే తిరగబడతాం

అన్నదాతలను ఇబ్బందులకు గురిచేస్తే పెద్ద ఎత్తున తిరగబడతామని సీపీఐ జిల్లానాయకుడు శ్రీహరి, మండలకార్యదర్శి లక్ష్మినారాయణశెట్టి అన్నారు. బుధవారం తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని తహసీల్దార్ చాంద్‌పాషకు అందజేసారు. ఈ కార్యక్రమంలో సీఎస్‌శెట్టి, మోష, ఖాజపీర్, రైతులు ఉన్నారు.



ఆత్మకూర్‌లో వర్షంలో రైతుల నిరీక్షణ

ప్రైవేట్ ఫర్టిలైజర్ షాపులకు యూరియా

అమరచింత: యూరియా కొరతతో రైతులు ఇబ్బంది పడుతున్నారనే సమాచారంతో అధికారులు గురువారం నుంచి యూరియాను సరఫరా చేయడానికి ప్రైవేట్ ఫర్టిలైజర్ షాపులకు అనుమతి ఇచ్చారు. గురువారం నుంచి యూరియా సంచులు రైతులకు అందుబాటులో ఉండనున్నట్లు ఏడీఏ దామోదర్ తెలిపారు. తాము సూచించిన ఫర్టిలైజర్ షాపులకు వెళ్లి కొనుగోలు చేసుకోవాలని సూచిస్తున్నారు.